అనుక్షణం ప్రజల పక్షం
జర్నలిస్ట్ వార్త
RNI NO: TELTEL/2023/87607
తెలుగు దిన పత్రిక

# గురుకుల సీట్లు సాధించిన కాకతీయ విద్యాలయ విద్యార్థులు





**దామరచర్ల/మే 3(జర్నలిస్ట్ వార్త):** మండల పరిధిలోని కొండ్రపోల్ గ్రామంలో ఉన్న కాకతీయ విద్యాలయ విద్యార్థులు గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సీట్లు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సీట్లు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేసింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్.జె. అహ్మద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ, విద్యార్థుల కఠోర శ్రమ వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# రాళ్ళవాగు తండాలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

## అమరవీరుల త్యాగాల పునాదులపైనే రాష్ట్రం ఏర్పడింది: సర్పంచ్ శంకర్ నాయక్







**మిర్యాలగూడ రూరల్/మే 3(జర్నలిస్ట్ వార్త):** అమరవీరుల త్యాగాల పునాదులపైనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని రాళ్ళవాగు తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ ధీరావత్ శంకర్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శంకర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ మాట్లాడుతూ కోట్లాది ప్రజల దశాబ్దాల ఆకాంక్ష, ఎందరో యువకుల బలిదానాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం సాకారమైందన్నారు. అమరవీరుల త్యాగాలు అమూల్యమైనవని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ వేడుకల్లో ఉమ్మడి కొండ్రపోల్ మాజీ సర్పంచ్ ధీరవత్ మాన్య నాయక్, సీనియర్ నాయకులు చందు నాయక్, సక్రు నాయక్, రమణ నాయక్, రవి నాయక్, శోభన్ నాయక్, నాగు నాయక్, నగేష్ నాయక్, మురళి నాయక్, రాకేష్ నాయక్



పాల్గొన్నారు. అలాగే ఉపసర్పంచ్ గుగులోతు నాగమణి కిషన్, వార్డు సభ్యులు డి. కోట నాయక్, మంగ కిషన్, 3వ వార్డు ఇన్‌ఛార్జ్ బుజ్జమ్మ, హచ్చా నాయక్, ధర్మ నాయక్, లక్ష్మీ వీరన్న నాయక్ యువ నాయకులు వంశీనాయక్ తదితరులు పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు.